# అక్షర దర్బార్


www.aksharadarbar.com

Voice of the people


## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- సాండ్ లారీ ఓనర్ల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి
- ఘనంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

02






ఆదివారం 14, జూన్ 2026 | సంపుటి :03 | సంచిక :124 | పేజీలు :05 | వెల ₹5


## వారిది రాజకీయ దివాళాకోరుతనం

- నిజాన్ని అబద్ధంగా మార్చడం కేసీఆర్ కుటుంబానికే అలవాటు
- భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల ప్లాంట్‌ను యాదాద్రికి తరలించారు
- అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చి... ఇప్పుడు నీతులు చెప్తారా?
- బీఆర్ఎస్ హయాంలో భూపాలపల్లి నిధులన్నీ సిద్దిపేట, హైదరాబాద్‌కే...
- బీఆర్ఎస్ తీరుపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తీవ్ర ఆగ్రహం

03



## 17న ములుగులో 'జాబ్ మేళా'



- అర్హత 7వ తరగతి నుండి డిగ్రీ, డిప్లొమా వరకు..
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్


02

## 6 గంటల మహా సంకల్పం

- వర్ధన్నపేటలో అద్భుతం
- సజీవ సమాధి ధ్యాన దీక్ష సంపూర్ణం



02



## ఖాకీ నీడలో

# కామాంధుడి ఘాతుకం

### వివాహితపై నాలుగేళ్లుగా ఎస్ఐ లైంగిక దాడి

- న్యాయం చేస్తానని నమ్మించి నరకం చూపించిన ఎస్ఐ రాజ్ కుమార్
- న్యూడ్ ఫొటోలతో బ్లాక్‌మెయిల్, రెండుసార్లు బలవంతపు అబార్షన్లు
- భరించలేక ఐజీకి ఫిర్యాదు చేసిన బాధితురాలు.. పీఎస్‌లో కేసు నమోదు

04

చట్టాన్ని కాపాడి బాధితులకు న్యాయం చేయాల్సిన ఒక పోలీస్ అధికారి, రక్షకుడే భక్షకుడిగా మారి ఓ వివాహిత జీవితాన్ని నరకప్రాయం చేశాడు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సీసీఎస్ విభాగంలో పని చేస్తున్న ఎస్ఐ గోదారి రాజ్ కుమార్ ఖాకీ అధికార బలంతో ఓ వివాహితపై నాలుగేళ్లుగా అరాచకానికి పాల్పడుతున్న ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితుడి వేధింపులను భరించలేక బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో ఈ దారుణం బయటపడింది. హనుమకొండకు చెందిన సదరు యువతికి 2018లో బీ-ఫార్మసీ చదువుతున్న సమయంలో స్థానిక యువకుడితో పరిచయమై పెళ్లి జరిగింది. వీరికి ఒక పాప కూడా ఉంది. అయితే, కొద్దిరోజుల తర్వాత దంపతుల మధ్య కుటుంబ కలహాలు రావడంతో, సదరు వివాహిత 2022 మార్చిలో హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేసింది. ఆ సమయంలో అదే స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ గోదారి రాజ్ కుమార్ ఆమెకు పరిచయమయ్యాడు. నీకు న్యాయం చేస్తానని నమ్మబలికి, తనకు తెలిసిన ఒక న్యాయవాదితో ఆమె భర్త నుండి విడాకులు ఇప్పించాడు. ఆ తర్వాత సదరు వివాహితను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, లొంగదీసుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో ఆమె రెండు సార్లు గర్భం దాల్చగా బలవంతంగా అబార్షన్లు చేయించాడు.

- అక్షరదర్బార్ , హనుమకొండ




## మహిళా ఉద్యోగుల ఫొటోలు మార్ఫింగ్

### వ్యవసాయ అధికారి అరెస్ట్

- జనగామ కలెక్టర్ సంచలన నిర్ణయం
- శాఖలో ప్రక్షాళన..ఏఓల బదిలీ

02

# మహిళా ఉద్యోగుల ఫొటోలు మార్ఫింగ్

- వ్యవసాయ అధికారి అరెస్ట్
- జనగామ కలెక్టర్ సంచలన నిర్ణయం
- శాఖలో ప్రక్షాళన.. ఏఓల బదిలీ




అక్షరదర్బార్, జనగామ: మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేధింపులకు గురి చేస్తున్న ఒక వ్యవసాయ అధికారి లీలలు జనగామ జిల్లాలో కలకలం రేపాయి. కార్యాలయంలో తోటి మహిళా ఉద్యోగుల అనుమతి లేకుండా ఫోటోలు తీసి, వాటిని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో అసభ్యకర కామెంట్లు పెట్టిన వ్యవసాయ శాఖ అధికారి (ఏఓ) విజయ్ రెడ్డిని పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లా కలెక్టర్‌గా సందీప్ కుమార్ ఝా బాధ్యతలు స్వీకరిం చినప్పటి నుండి అటు ప్రజల పక్షాన నిలుస్తూనే, ఇటు ప్రభుత్వ ఉద్యోగుల భద్రతకు, క్రమశిక్షణకు పెద్దపీట వేస్తున్నారు. కార్యాలయాల్లో మహిళలకు రక్షణ కల్పించే 'పోష్' చట్టంపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ శాఖలో పనిచేసే ఓ మహిళా ఉద్యోగి తాను ఎదుర్కొంటున్న వేధింపులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి సైబర్ క్రైమ్, ఐటీ మానిటరింగ్ సెల్, ఇంటర్నల్ కమిటీ ద్వారా సమగ్ర విచారణ జరిపించారు. ఈ విచారణలో కేవలం ఒక్కరే కాకుండా, వ్యవసాయ శాఖకు చెందిన పలువురు మహిళా అధికారులు కూడా విజయ్ రెడ్డి చేతిలో బాధితులుగా మారినట్లు నిర్ధారణ అయింది. నిందితుడిపై గతంలోనూ ఇలాంటి ఆరోపణలు ఉన్నట్లు తేలింది.

### నమోదైన కేసులు ఇవే...


విచారణలో తప్పు రుజువు కావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు, వరంగల్ సైబర్ క్రైమ్ విభాగం నిందితుడిపై కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేశారు. కొత్త చట్టం ప్రకారం బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) కింద కేసులు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు.

### శాఖలో భారీ ప్రక్షాళన.. ఏఓల బదిలీ

ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.. వ్యవసాయ శాఖలో తదుపరి సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. చాలా సంవత్సరాలుగా ఒకే కార్యాలయంలో తిష్టవేసి ఉన్న వ్యవసాయ అధికారు(ఏఓ)లను అందరినీ తక్షణమే ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యపై అత్యంత వేగంగా స్పందించి, నిందితుడిని కటకటాల్లోకి నెట్టడమే కాకుండా.. భవిష్యత్తులో మహిళా ఉద్యోగులకు పూర్తి భద్రత ఉంటుందనే నమ్మకాన్ని కల్పించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు మహిళా అధికారులు, సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- సాండ్ లారీ ఓనర్ల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి
- ఘనంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం




అక్షరదర్బార్, వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సాండ్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర సాండ్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మచ్చిరెడ్డి రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన లారీ యజమానులందరికీ అందే విధంగా పాటుపడాలని ఆయన కోరారు. శనివారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని మూడవ డివిజన్ ఆరెపల్లిలో సాండ్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మచ్చిరెడ్డి రాజేందర్ రెడ్డి... ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన సీహెచ్ శ్రీనివాస్ నాయుడు, కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఆయన ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.

### నూతన కమిటీకి ఘన సన్మానం

కార్యక్రమంలో భాగంగా మూడవ డివిజన్ మాజీ కార్పొరేటర్ జన్ను శిబారాణి అనిల్ కుమార్, తెలంగాణ రాష్ట్ర సాండ్ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి చాంద్ పాషా, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కొయ్యడ సుధాకర్ తదితరులు పాల్గొని, నూతన జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ నాయుడును, కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాండ్ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి యాకూబ్ షరీఫ్, క్యాషియర్ కిషోర్ నాయక్, వైస్ ప్రెసిడెంట్లు మార్కు విక్రమ్ గౌడ్, ఎండి గౌస్, వెంకటస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముల్కల్లా ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు విక్రమ్ గౌడ్, వేముల భాస్కర్, సీహెచ్ రాజేందర్, గౌరవ సలహాదారు కుమారస్వామితో పాటు లారీ ఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# 17న ములుగులో 'జాబ్ మేళా'

- అర్హత 7వ తరగతి నుండి డిగ్రీ, డిప్లొమా వరకు..
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్




అక్షరదర్బార్, ములుగు: గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించి, వారి కుటుంబాల భవిష్యత్తులో వెలుగులు నింపాలనే లక్ష్యంతో ములుగు జిల్లా పరిపాలన యంత్రాంగం, పోలీస్ శాఖ సంయుక్తంగా ఉపాధి కల్పన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా ఈనెల 17న ములుగు పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా "మెగా జాబ్ మేళా – 2026" నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, ఇంజినీరింగ్, టెక్నికల్, ఫార్మసీ, స్కిల్డ్ వర్క్, సర్వీస్, ఇతర రంగాలకు చెందిన 70కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయి. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ వంటి మెట్రోపాలిటన్ నగరాలతో పాటు, స్థానిక ప్రాంతీయ జిల్లాల్లోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. బుధవారం ఉదయం 9 గంటల నుండి ములుగు పట్టణ పరిధిలోని ఇంచెర్ల గ్రామంలో గల ఎంఆర్ గార్డెన్స్ లో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ మెగా జాబ్ మేళాకు మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

### ఉద్యోగ అర్హతలు ఇవే..

7వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారి నుండి మొదలుకొని.. ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, తత్సమాన అర్హతలు కలిగిన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. అభ్యర్థులు వెంట తెచ్చుకోవాల్సిన పత్రాలు.. నూతన బయోడేటా ప్రతులు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యా అర్హతల ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు కార్డులు

### ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్.. సహాయక నంబర్లు

ఈ జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశిత క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇతర పూర్తి వివరాలు, సందేహాల కొరకు ములుగు డీఎస్పీ, 8712670103, సీఐ 8712670111ని సంప్రదించాలని తెలిపారు. గ్రామీణ యువత తమ ప్రతిభను చాటుకుని, మంచి ఉద్యోగాన్ని సాధించి ఆర్థికంగా స్థిరపడటానికి ఇదొక అరుదైన అవకాశమని, జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# 6 గంటల మహా సంకల్పం

- వర్ధన్నపేటలో అద్భుతం
- సజీవ సమాధి ధ్యాన దీక్ష సంపూర్ణం

అక్షరదర్బార్, వర్ధన్నపేట: వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఆధ్యాత్మిక శక్తుల సంగమం ఆవిష్కృతమైంది. అఘోర తంత్రసాధనలో అత్యంత కఠినమైన సజీవ సమాధి ధ్యానాన్ని ప్రముఖ సాధకులు రామకృష్ణ అఘోర అత్యంత నిష్టతో చేపట్టారు. మన భారత దేశం సురక్షితంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, పాడిపంట, గొడ్డు గోదా అంతా బాగుండాలని కాలభైరవ స్వామి అనుగ్రహంతో 96 గంటల ధ్యాన దీక్ష ఈనెల 9న మధ్యాహ్నం 12:15 గంటలకి ప్రారంభమై శనివారం మధ్యాహ్నం 12:15 గంటలకు ముగిసింది. ఈ అరుదైన ఆధ్యాత్మిక ఘట్టానికి కాలభైరవ ఉపాసకులు విజయనాయక్ పర్యవేక్షించారు. కాలభైరవుని అనుగ్రహంతో సాగిన ఈ ఆధ్యాత్మిక ప్రక్రియను తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు

# వారిది రాజకీయ దివాళాకోరుతనం

- నిజాన్ని అబద్ధంగా మార్చడం కేసీఆర్ కుటుంబానికే అలవాటు
- భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల ప్లాంట్‌ను యాదాద్రికి తరలించారు
- అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చి... ఇప్పుడు నీతులు చెప్తారా?
- బీఆర్ఎస్ హయాంలో భూపాలపల్లి నిధులన్నీ సిద్దిపేట, హైదరాబాద్‌కే...
- -బీఆర్ఎస్ తీరుపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తీవ్ర ఆగ్రహం



అక్షరదర్బార్, భూపాలపల్లి: సింగరేణి సంస్థను సర్వ నాశనం చేసిన వారే ఇప్పుడు దాని పరిరక్షకులుగా మాట్లాడటం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శన మని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిజాన్ని అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా మార్చే సంస్కృతి ఈ రాష్ట్రంలో ఒక్క కేసీఆర్ కుటుంబానికే అలవాటైందని ఆయన ఘాటుగా విమర్శించారు. శనివారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

### సింగరేణిని దోపిడీ కేంద్రంగా మార్చారు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని కార్మికుల సంక్షేమం కోసం కాకుండా, కేవలం తమ దోపిడీ కేంద్రంగా మార్చుకుందని ఎమ్మెల్యే గండ్ర ఆరోపిం చారు. "భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం యాదాద్రికి తరలించారు. ప్రాజెక్టు వ్యయాలను అమాంతం పెంచేసి వేల కోట్ల రూపాయల ప్రజాధ నాన్ని దుర్వినియోగం చేశారు. నాసిరకం సామగ్రి, అవినీతి నిర్మాణాలతో ఆ ప్లాంటును పనికిరాని స్థితికి చేర్చారు." అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.

### భూపాలపల్లి నిధుల మళ్ళింపు...

సింగరేణి గనుల వల్ల ఇబ్బందులు పడుతున్న భూపాల పల్లి ప్రాంత ప్రజల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం సిద్దిపేట, హైదరాబాద్ వంటి ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలించిందని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇక్కడి ప్రజలకు న్యాయం చేయకుండా, రాజకీయ స్వార్థం కోసం నిధులను మళ్లించిన చరిత్ర బీఆర్ఎస్‌ది అని దుయ్యబట్టారు.

### హరీష్ రావు పర్యటనపై ఎద్దేవా...

మాజీ మంత్రి హరీష్ రావు భూపాలపల్లి పర్యటనలో సింగరేణిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే గండ్ర ఎద్దేవా చేశారు. పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో రాష్ట్రాన్ని నష్టపరిచిన బీఆర్ఎస్‌కు ప్రజలు ఇప్పటికే ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. అయినప్ప టికీ తమ తప్పులను అంగీకరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి దివాళాకోరుత నమేనన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు దేవన్, పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతిని ధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ మండలం ఉపసర్పంచ్ ఫోరం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### మండల అధ్యక్షునిగా అన్నబోయిన రాజు

అక్షర దర్బార్ వెంకటాపూర్ : వెంకటాపూర్ మండల కేంద్రంలో మండలంలోని ఉపసర్పంచ్ ల ఫోరమ్ కమిటీని ఏకగ్రీవంగా ములుగు జిల్లా అధ్యక్షులు అంకం సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ మండల ఉపసర్పంచుల మండల అధ్యక్షునిగా ఉపసర్పంచ్ అన్నబోయిన రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచుల సమస్యలను తీర్చడానికి తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కి సమిష్టి కృషి చేయాలనీ కోరారు.అనంతరం నూతన కమిటీ ఉపాధ్యక్షునిగా మోరే లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా పాద్య రాజు, ప్రచార కార్యదర్శిగా జొన్నల రమ్య రమేష్, అధికార ప్రతినిధిగా తవిటి లావణ్య కుమారస్వామి, కార్యవర్గ సభ్యులుగా జంబుల రాజమణి,పులి నరసయ్య,కొండం తిరుపతి, ని ఎన్ను కున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి జిల్లా ఉపాధ్య క్షులు చింతం ప్రకాష్ రావు, గోవింద్ రాజ్ కుమార్ తో



పాటు మండలంలోని వివిధ గ్రామాల ఉప సర్పంచులు హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శాలువాలు భోకే లతో ఘన సన్మానం నిర్వహించారు.

### ములుగు జిల్లా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సన్మానం

వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన అన్నబో యిన రాజు ముదిరాజ్ ఉప సర్పంచ్ ల ఫోరం మండల



అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ములుగు జిల్లా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో అన్నబోయిన రాజు ను పూల గుచ్చం మరియు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు సురేష్, ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు అన్నబోయిన శ్రావణ్, కనుకుంట్ల బిక్షపతి, రెడ్డి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# మహముత్తారం పోలీస్ స్టేషన్‌లో అడిషనల్ ఎస్పీ తనిఖీ

### ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని ఆదేశం

అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ శనివారం మహముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టేషన్ పరిధిలోని రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు మరియు ఠాణా ఆవరణ పరిశుభ్రతను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి, పారద ర్శకంగా దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. మండలంలో నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు నమ్మకమైన, జవాబుదారీతనంతో కూడిన రక్షణ సేవలను అందించాలని స్థానిక అధికారులను ఆదేశించారు.



# ప్రారంభానికి నోచుకోని పరకాల ఆస్పత్రి


### బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

అక్షరదర్బార్, పరకాల: పరకాల పట్టణంలో నిర్మాణం పూర్తయిన 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ డిమాండ్ చేశారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆసుపత్రి భవనం సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రారంభించకపోవడం దురదృష్టకరమన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఆసుపత్రిని ప్రారంభోత్సవాల రాజకీయాల కోసం పెండింగ్‌లో ఉంచడం సరికాదని విమర్శించారు. వెంటనే పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంపై రాజకీయాలు మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

# 53వ సారి రక్తదానం చేసిన అశోక్..

- ప్రాణదాతగా మరోసారి సేవా స్ఫూర్తి..
- యువతకు ఆదర్శంగా నిలిచిన సామాజిక సేవకుడు

అక్షరదర్బార్,పరకాల: శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు అమ్మ అశోక్ రక్తదానంలో మరో మైలురాయిని చేరుకు న్నారు. శనివారం పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో 53వ సారి రక్తదానం చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు.పేద ప్రజలకు అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడుతున్న అశోక్ సేవలు ప్రశంసనీయమని వైద్యులు పేర్కొన్నారు. రక్తదానం మహాదానం అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తున్న ఆయన యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అశోక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సమాజ సేవ పట్ల ఆయనకున్న అంకితభావం పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.



# వరమ్మకు నివాళి అర్పించిన సోద

అక్షరదర్బార్,పరకాల: పరకాల మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి సోదరి కుమ్మరి వరమ్మ గుండెపోటుతో మృతి చెందగా, శనివారం ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ ఒంటేరు సారయ్య, బొచ్చు సాల్మన్, బొచ్చు జెమిని, నాలుగో వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు బొచ్చు కుమార్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## పిల్లల పౌష్టికాహారంలో రాజీ వద్దు

- వంట సిబ్బందికి ప్రత్యేక శిక్షణ!
- పెద్ద కోడెపాక, పత్తిపాక కాంప్లెక్స్ హెచ్ఎంలకు, హెల్పర్లకు మధ్యాహ్న భోజన నిర్వహణపై అవగాహన

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలం పెద్ద కోడెపాక, పత్తిపాక గ్రామాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులకు, వంట సహాయకులకు పీఎం పోషణ్ మధ్యాహ్న భోజన నిర్వహణపై ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 15వ తేదీ నుండి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో వంట సిబ్బంది పాటించాల్సిన నియమాలను పత్తిపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి, పెద్ద కోడెపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మాలోత్ సారయ్య నాయక్ వివరించారు. వంటగదిని, పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలని, వంట చేసేటప్పుడు తలకు క్యాప్, చేతులకు గ్లౌజ్, మాస్కులు ధరించాలని సూచించారు. కూరగాయలను ఉప్పు నీటిలో కడిగి, కేవలం ఐయోడైజ్డ్ ఉప్పు, బ్రాండెడ్ నూనె మాత్రమే వాడాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి గడ్డం బిక్షపతి మాట్లాడుతూ.. వంట సిబ్బంది తప్పనిసరిగా ప్రభుత్వ మెనూ పాటించాలని, సేవా దృక్పథంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ఏప్రిల్ వరకు మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించామని, ప్రతీ స్కూల్లో గ్యాస్ మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన మందారిపేట వంట సహాయకురాలు షాలినిని శాలువాతో సన్మానించారు. ఈ సదస్సులో ప్రధానోపాధ్యాయులు రమేష్, శివశంకర్ మరియు వంట సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సన్నాహక సమావేశం

### విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు మంగళంపల్లి శ్రీనివాస్ పిలుపు



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : హైదరాబాద్ నగరంలో జరగనున్న అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర స్థాయి సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు మంగళంపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్యతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ స్వర్ణోత్సవ సన్నాహక సమావేశాన్ని హైదరాబాద్ కోటిలోని బీసీ భవన్‌లో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సంఘం వ్యవస్థాపకుడు, గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత డాక్టర్ జేబీ రాజు విచ్చేస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల, మండలాల కార్యవర్గ సభ్యులు, మేధావులు, ఉద్యోగులు, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## మోదీ 12 ఏళ్ల పాలన దేశానికి స్వర్ణయుగం

### పరకాలలో 15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయ్‌కుమార్ హర్షం



అక్షర దర్బార్, పరకాల : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పరకాల పట్టణ 15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయ్‌కుమార్ ప్రత్యేక హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ హయాంలో జరిగిన అభివృద్ధి, పేదల సంక్షేమ పథకాల అమలు దేశ చరిత్రలో ఒక స్వర్ణయుగంగా నిలిచిపోతుందన్నారు. సమాజంలో వెనుకబడిన చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ఆర్థిక వ్యవస్థ బలోపేతం, మౌలిక సదుపాయాల కల్పనలో దేశం అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. వికసిత భారత్ లక్ష్య సాధన దిశగా ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై సరికొత్త ప్రతిష్టను సొంతం చేసుకుందని విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

**ఖాకీ నీడలో**

# కామాంధుడి ఘాతుకం

- వివాహితపై నాలుగేళ్లుగా ఎస్ఐ లైంగిక దాడి
- న్యాయం చేస్తానని నమ్మించి నరకం చూపించిన ఎస్ఐ రాజ్ కుమార్
- న్యూడ్ ఫొటోలతో బ్లాక్‌మెయిల్, రెండుసార్లు బలవంతపు అబార్షన్లు
- భరించలేక ఐజీకి ఫిర్యాదు చేసిన బాధితురాలు.. పీఎస్‌లో కేసు నమోదు



అక్షరదర్బార్ , హనుమకొండ: చట్టాన్ని కాపాడి బాధితులకు న్యాయం చేయాల్సిన ఒక పోలీస్ అధికారి, రక్షకుడే భక్షకుడిగా మారి ఓ వివాహిత జీవితాన్ని నరకప్రాయం చేశాడు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సీసీఎస్ విభాగంలో పని చేస్తున్న ఎస్ఐ గోదారి రాజ్ కుమార్ ఖాకీ అధికార బలంతో ఓ వివాహితపై నాలుగేళ్లుగా అరాచకానికి పాల్పడుతున్న ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితుడి వేధింపులను భరించలేక బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో ఈ దారుణం బయటపడింది. హనుమకొండకు చెందిన సదరు యువతికి 2018లో బీ-ఫార్మసీ చదువుతున్న సమయంలో స్థానిక యువకుడితో పరిచయమై పెళ్లి జరిగింది. వీరికి ఒక పాప కూడా ఉంది. అయితే, కొద్దిరోజుల తర్వాత దంపతుల మధ్య కుటుంబ కలహాలు రావడంతో, సదరు వివాహిత 2022 మార్చిలో హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేసింది. ఆ సమయంలో అదే స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ గోదారి రాజ్ కుమార్ ఆమెకు పరిచయమయ్యాడు. నీకు న్యాయం చేస్తానని నమ్మబలికి, తనకు తెలిసిన ఒక న్యాయవాదితో ఆమె భర్త నుండి విడాకులు ఇప్పించాడు. ఆ తర్వాత సదరు వివాహితను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, లొంగదీసుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో ఆమె రెండు సార్లు గర్భం దాల్చగా బలవంతంగా అబార్షన్లు చేయించాడు.

**న్యూడ్ ఫొటోలతో బ్లాక్‌మెయిల్.. హోటళ్లకు తీసుకెళ్లి దాడులు**

బాధిత వివాహిత తన పెళ్లి విషయంపై ఎస్ఐ రాజ్ కుమార్‌ను గట్టిగా నిలదీయడంతో అతనిలోని అసలు స్వరూపం బయటపడింది. ఆమెకు సంబంధించిన న్యూడ్ ఫోటోలను చూపించి బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించాడు. అంతటితో ఆగక ఆమె పని చేసే చోటుకి ఫోన్ నంబర్ లొకేషన్ ద్వారా తెలుసుకుని వెళ్లి, అక్కడి నుండి బలవంతంగా హోటళ్లకు తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడేవాడు. ఆమె ఫోన్ నంబర్‌ను ట్రాక్ చేస్తూ నిరంతరం అనుమానిస్తూ వేధించేవాడు. ఈ నెల మొదటి వారంలో కూడా ఎస్ఐ రాజ్ కుమార్ బాధితురాలిని హనుమకొండలోని ఓ హోటల్‌కు తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడి, విచక్షణారహితంగా కొట్టాడు. దాంతో సదరు మహిళ "నన్ను వదిలిపెట్టేయ్.. నాకు ఒక పాప ఉంది, నా బతుకు నేను బతుకుతాను" అని కాళ్ల మీద పడి వేడుకున్నా ఆ కామాంధుడు కరగలేదు. "నిన్ను ఎవడు పెళ్లి చేసుకోకుండా చేస్తా.. జీవితాంతం నాతోనే లైంగికంగా ఉండాలి. లేదంటే నీ న్యూడ్ పిక్స్ బయటపెడతా" అంటూ తీవ్రంగా బెదిరించాడు.

**ఐజీని ఆశ్రయించిన బాధితురాలు.. కేసు నమోదు**

ఎస్ఐ రాజ్ కుమార్ చేస్తున్న అరాచకాలను భరించలేక, ప్రాణభయంతో సదరు బాధిత మహిళ రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఐజీకి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం శనివారం భరోసా సెంటర్‌లో మహిళా పోలీస్ అధికారి బాధితురాలి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. అనంతరం కేసును హనుమకొండ పోలీస్ స్టేషన్‌కు రిఫర్ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు హనుమకొండ పీఎస్‌లో ఎస్ఐ రాజ్ కుమార్‌పై లైంగిక దాడి, బెదిరింపులు, చీటింగ్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్ తెలిపారు.

**గతంలోనూ అవినీతి కేసులో సస్పెండ్**

నిందితుడు ఎస్ఐ రాజ్ కుమార్ గతంలో ఎల్కతుర్తి పీఎస్‌లో పని చేసినప్పుడు అవినీతి కారణాల వల్ల సస్పెండ్ కూడా అయ్యాడు. న్యాయం కోసం వచ్చిన అభాగ్యురాలిని నమ్మించి, నాలుగేళ్లుగా కామవాంఛతో నరకం చూపించిన పోలీస్ అధికారి నిర్వాకం ఇప్పుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో తీవ్ర కలకలం సృష్టిస్తోంది.

# బడుల పక్కనే బార్లు.. ‘బడిబాట’ సాగేదెలా?

- కిరాణా దుకాణాల్లో నిత్యవసరాల మాదిరిగా మద్యం అమ్మకాలు..
- ఆందోళన చెందుతున్న తల్లిదండ్రుల



అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల సమీపంలోనే కొందరు కిరాణా దుకాణాల ముసుగులో విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ, తాగినోడికి తాగినంతగా లభిస్తుండటంతో పల్లెల్లో మందుబాబుల తాకిడి ఎక్కువైంది. ఒకవైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి, ప్రతీ బిడ్డను ప్రభుత్వ స్కూళ్లలోనే చేర్పించాలని ఉపాధ్యాయుల ద్వారా ప్రచారం నిర్వహిస్తోంది. ఉపాధ్యాయులు ఇళ్లకు వచ్చి ప్రభుత్వ బడుల్లోని వసతులను వివరిస్తున్నా, స్కూళ్ల పక్కనే వెలిసిన బెల్టుషాపుల అరాచకాలు చూసి పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు వెనకాడుతున్నారు. అధికారులు బెల్టుషాపులపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటనలు గుప్పిస్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో అక్రమ మద్యం దుకాణాలు నడుస్తున్నాయి. ఈ దందాపై పత్రికల్లో పలుమార్లు వార్తలు వచ్చినప్పటికీ ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, విద్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలల పరిసరాల్లో మద్యం అమ్మకాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.